# హెచ్‌సీఏలో నిధుల గోల్‌మాల్..!

**ఈడీ విచారణలో సంచలన విషయాలు • సురేందర్ అగర్వాల్ క్విడ్ ప్రాకో వెలుగులోకి • 51.29 లక్షల ఆస్తులు ఈడీ అటాచ్**

న్యూఢిల్లీ: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో అవినీతి వ్యవహారం మరో మారు వార్తల్లో ప్రముఖంగా నిలిచింది. హెచ్‌సీఏలో భారీ మొత్తంలో నిధులు గోల్‌మాల్ జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలో వెలుగు లోకి వచ్చింది. క్రికెట్ బాల్స్, బకెట్ కుర్చీలు, జిమ్ పరిక రాల కొనుగోలు వ్యవహా రంలో గత హెచ్‌సీఏ పాలకవర్గ సభ్యులు చేసిన భారీ అవినీతి బట్ట బయలైంది. మార్కెట్ ధరకు మించి పలు కంపెనీలు సాగించిన ఈ అవినీతి దందాతో హెచ్‌సీఏను మరోమారు కుదుపునకు లోను చేసింది. ఈ వ్యవహారంలో హెచ్‌సీఏ మాజీ ఉపాధ్యక్షుడు, కోశాధికారి సురేందర్ అగర్వాల్ కీలకంగా వ్యవహరించినట్లు ఈడీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. క్విడ్‌ప్రాకో జరిగిన ఇందులో మొత్తం 90 లక్షల అవినీతి జరిగినట్లు గుర్తించిన ఈడీ.. రూ.51.29 లక్షల ఆస్తులను ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండ రింగ్ యాక్ట్ (పీఎమ్ఎ ల్ఏ) అటాచ్ చేసినట్లు తెలి పింది. మొత్తంగా లక్షలు రూపాయలు చేతులు మారిన ఈ అవినీతి దందాలో ఈడీ పలు సంచలనాల విష యాలు వెలుగులోకి తీసుకొచ్చింది. ప్లేయర్లు, స్టేడియం కోసం బాల్స్, బకెట్ కుర్చీలు, జిమ్ పరికరాల కోసం సారా స్పోర్ట్స్, ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్, బాడీ డ్రెంచ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు హెచ్‌సీఏ కాంట్రాక్టులు అప్పగించింది. అయితే మార్కెట్ ధరకు మించి అధిక మొత్తానికి కోట్ చేసిన ఈ కంపెనీలు క్విడ్‌ప్రాకో కింద సురేం దర్ అగర్వాల్‌కు భారీ మొత్తంలో డబ్బులు ముట్టజెప్పినట్లు విచారణలో తేలింది. ఇందులో సురేందర్ అగర్వాల్ కుటుంబానికి రూ.90.86 లక్షల లబ్ధి చేకూరినట్లు ఈడీ వర్గాలు స్పష్టం చేశాయి. సురేందర్ భార్యకు చెందిన కేబీ జువెల్లర్స్‌కు సారా స్పోర్ట్స్ 17 లక్షలు జమా చేయగా, కొడుకు అక్షిత్ అగర్వా ల్‌కు మ్యూజిక్ షో, ఈవెంట్ మేనేజ్ మెంట్ కింద డబ్బులు అందాయి. బకెట్ కుర్చీల కొనుగోలు కింద ఎక్సలెంట్ ఎంటర్ ప్రైజెస్..అక్షిత్ అగర్వాల్ అకౌంట్‌తో పాటు వజ్రాలు కొన్నందుకు కేబీ జువెల్లర్స్‌కు రూ.21.86 లక్షలు ముట్టజెప్పాయి. అంత టితో ఆగకుండా సురేందర్‌తో పాటు అతని కోడలు వ్యక్తిగత అకౌంట్లకు తోడు కేబీ జువెల్లర్స్‌కు జిమ్ పరికరాల సరఫరా కంపెనీ బాడీ డ్రెంచ్ ఇండియా రూ.52 లక్షలు ఇచ్చినట్లు విచార ణలో తేటతెల్లమైంది. ఇదిలా ఉంటే 20 కోట్ల నిధుల దుర్వి నియోగంపై ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ విచారణ కొనసాగించింది. ఈ వ్యవహారంలో హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్లతో పాటు మాజీ అధ్యక్షుడు మహమ్మద్ అజారుద్దీన్‌ను ఈడీ విచారించిన సంగతి తెలిసిందే. మొత్తంగా ఈ విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకా శమున్నట్లు తెలుస్తున్నది.

# హైడ్రా సమక్షంలోనే చెరువుల కబ్జానా?

- గంగారం చెరువు స్థలంలో అక్రమార్కులు మట్టి నింపారు
- చెరువు స్థలాల కబ్జాకు హైడ్రా సిబ్బందే సహకరిస్తున్నారా?
- ప్రజాపద్దుల సంఘం చైర్మన్ ఆరికపూడి గాంధీ నిలదీత



మియాపూర్ పటేల్‌కుంట చెరువు సుందరీకరణ పనుల ప్రారంభోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, చిత్రంలో డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్, మార్చి 19: చెరువుల సుంద రీకరణ, పరిరక్షణపై హైడ్రాకు చిత్తశుద్ధి లోపిం చిందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ విమర్శలు గుప్పించారు. మియాపూర్‌లోని పటేల్‌కుంట చెరువు సుంద రీకరణ పనులను ప్రారంభించిన తర్వాత సమావేశంలో అరికెపూడి గాంధీ మాట్లా డుతూ చెరువుల పరిరక్షణ కోసం హైడ్రా సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలోనే గంగారం చెరువులోని ఐదు ఎకరాల స్థలంలో అక్రమా ర్కులు మట్టి నింపారని మండిపడ్డారు. ఈ తతంగం చూస్తుంటే కబ్జాదారులకు హైడ్రా సిబ్బంది సహకరిస్తున్నట్టు అనుమానం కలు గుతున్నదని ఆరోపించారు. స్థలాల ఆక్రమ ణకు సహకరిస్తుండడం చూస్తుంటే చెరువుల పరిరక్షణపై హైడ్రాకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతున్నదని ఆగ్రహం వ్యక్తంచే శారు. చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకుం టామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెబు తుంటే, ఆ విభాగం సిబ్బంది చెరువు స్థలా లను అన్యాక్రాంతమయ్యేలా వ్యవహరించం సరికాదని మండిపడ్డారు.

**హైడ్రాలో అసలేం జరుగుతున్నది?**

హైడ్రా వ్యవహారం వివాదాస్పదమవుతు న్నది. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి చెందిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి హైడ్రాపై తీవ్ర ఆరోప ణలు చేశారు. నోటీసుల పేరుతో హైడ్రా దందా చేస్తున్నదని సంచలన ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలోనే క్యాబినెట్ హోదాలో ఉన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ హైడ్రా తీరును తప్పుబట్టారు. రాజకీ యాల కోసం తాను మాట్లాడటంలేదని, పూర్తి స్థాయి సమాచారంతోనే వివరాలు వెల్లడిస్తు న్నట్టు చెప్పారు. ఈ విషయాన్ని మీ అధికారు లకు చెప్పండి అంటూ అక్కడే ఉన్న హైడ్రా సిబ్బందిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## తెలంగాణ మహిళా ఖోఖో కెప్టెన్‌గా రూప



మక్తల్, మార్చి 19: ఢిల్లీలో జరుగనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖోఖో టోర్నీలో పాల్గొనే తెలంగాణ మహిళా జట్టు కెప్టెన్‌గా రూప వ్యవహరించనుంది. ఈ విషయాన్ని నారాయణపేట జిల్లా కర్ని జెడ్పీహెచ్ఎస్ జీహెచ్ఎం వెంకటయ్యగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్ని పాఠశాలలో ప్రస్తుతం ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రూప..ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు జరుగనున్న టోర్నీలో బరిలోకి దిగనుంది. విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన రూప..కెప్టెన్‌గా ఎంపిక కావడంపై ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఛెత్రీ రీఎంట్రీ అదుర్స్

షిల్లాంగ్: భారత ఫుట్‌బాల్ దిగ్గజం సునీల్ ఛెత్రీ రీఎంట్రీ అదిరిపోయింది. రిటైర్మెంట్ నుంచి బయటికి వచ్చిన ఛెత్రీ బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనే సత్తాచాటాడు. బుధ వారం జరిగిన స్నేహపూర్వక మ్యాచ్‌లో భారత్ 3-0తో మాల్దీవులుపై అద్భుత విజయం సాధించింది. దీంతో గత 12 మ్యాచ్‌ల్లో ఓటములకు తెరపడింది. టీమ్ ఇండియా తరఫున రాహుల్ బెకె(35ని), లిస్టన్ కొలాకో(66ని), సునీల్ ఛెత్రీ(76ని) ఒక్కో గోల్ చేశారు. మ్యాచ్‌లో మూడింటికి మూడు హెడర్ గోల్స్ కావడం విశేషం.

## బడ్జెట్‌లో క్రీడలకు 465 కోట్లు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: తెలం గాణ వార్షిక బడ్జెట్‌లో క్రీడా రంగా నికి రాష్ట్ర ప్రభుత్వం 465 కోట్లు కేటాయించింది. బుధవారం అసెం బ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పలు ప్రాతిపాదనలు చేశారు. సిటీ పరిసరాల్లో ఉన్న హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తామని, ఫోర్త్ సిటీలో స్పోర్ట్స్ హబ్ సహా ప్రపంచ స్థాయి ప్రమాణా లతో సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో 12 క్రీడా అకాడమీలు ఏర్పాటు చేస్తామన్నారు. అంతర్జా తీయ స్థాయిలో రాణిస్తూ రాష్ట్రా నికి మంచి పేరు తీసుకొచ్చిన మహ్మద్ సిరాజ్, నిఖత్‌జరీన్, దీప్తి జివాంజీ పేర్లను బడ్జెట్ ప్రసం గంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. బడ్జెట్‌లో సముచిత రీతిలో నిధులు కేటాయించడం పట్ల సాట్స్ సిబ్బంది, ప్లేయర్లు, కోచ్‌లు సంతోషం వ్యక్తం చేశారు. కేటాయింపులకు తగ్గట్లు క్రీడలను అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవం త్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని సాట్స్ చైర్మన్ శివ సేనారెడ్డి పేర్కొన్నారు.

## చాహల్, ధనశ్రీ విడాకులకు తొలిగిన అడ్డు

**భరణంగా రూ.4.75 కోట్లు ఇచ్చేందుకు అంగీకారం**



ముంబై: టీమ్‌ఇండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ వివాహ బంధానికి తెరపడ్డట్టే! గత కొంతకాలంగా విడాకుల వార్తలు వినిపిస్తున్న వేళ ఈ ఇద్దరూ.. 2025 ఫిబ్రవరి 5న ముంబైలోని ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ధనశ్రీకి భరణం కింద రూ. 4.75 కోట్లు ఇచ్చేందుకు చాహల్ అంగీకరిం చినట్టు (ఇప్పటికే ఇందులో రూ. 2.37 కోట్లు చెల్లించాడు) తెలుస్తోంది. భరణం విష యంలోనూ ధనశ్రీ రూ. 60 కోట్లు డిమాండ్ చేసినట్టు వార్తలు రాగా అవన్నీ పుకార్లే అని తేలింది. ఇక 2022 నుంచే ఈ ఇద్దరూ వేర్వే రుగా ఉంటున్నారట. పరస్పర అంగీకా రంతో ఈ జంట విడాకులు తీసుకోవాలని కోరుకుంటున్న నేపథ్యంలో ఆరు నెలల కూలింగ్ పీరియడ్‌ను మినహాయించాలని ఫ్యామిలీ కోర్టును అభ్యర్థించగా అందుకు న్యాయస్థానం ఒప్పుకోలేదు. దీనిని సవాల్ చేస్తూ చాహల్ తరఫు న్యాయవాది హైకోర్టును ఆశ్రయించగా అందుకు న్యాయస్థానం పిటీషన్ దారుకు అనుకూలంగా తీర్పునిచ్చింది. 2022 నుంచే విడివిడిగా ఉంటున్నందున మళ్లీ ఆరు నెలల కూలింగ్ పీరియడ్ అవసరం లేదని స్పష్టం చేసింది. దీంతో త్వరలోనే వీరి విడా కులపై ప్రకటన వెలువడే చాన్స్ ఉంది.

## పాండ్యాపై నిషేధం.. ముంబై సారథిగా సూర్య



IPL మరో 2 రోజుల్లో

ముంబై: మరో రెండు రోజుల్లో మొదలుకా బోయే ఐపీఎల్-18వ సీజన్‌లో మాజీ చాంపి యన్ ముంబై ఇండి యన్స్ తమ ఆరంభ మ్యాచ్‌ను రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా లేకుండానే ఆడనుంది. నిరుటి ఐపీఎల్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతడిపై ఒక్క మ్యాచ్ నిషేధం ఉన్న నేపథ్యంలో తొలి మ్యాచ్‌లో ముంబైని సూర్యకుమార్ నడిపిం చనున్నాడు. ఈనెల 23న ముంబై.. చెన్నై తో 2025 సీజన్‌ను ఆరంభించనుంది.

## ఐపీఎల్‌లో అంపైర్‌గా కోహ్లీ స్నేహితుడు

ముంబై: విరాట్ కోహ్లీ మాజీ సహచరుడు, 2008లో అతడి సారథ్యంలోనే అండర్-19 ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న తన్మయ్ శ్రీవాస్తవ ఐపీఎల్‌లో కొత్త అవతారమెత్తనున్నాడు.ఈసీజన్‌లో తన్మయ్ అంపైర్‌గా సేవలందించనున్నాడు. అండర్-19 ప్రపంచకప్‌లో మెరిసినా జాతీయ జట్టుకు ఎంపిక కాలేకపోయిన తన్మయ్.. ఐపీఎల్‌లో తొలి రెండు సీజన్ల పాటు పంజా బ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. దేశవాళీలో యూపీకి ఆడిన అతడు.. 2020లో ఆటకు వీడ్కోలు పలికాడు. ఐపీఎల్‌లో ఆడి ఇదే లీగ్‌లో అంపైర్‌గా పనిచేయబోతున్న తొలి వ్యక్తిగా తన్మయ్ రికార్డులకెక్కనున్నాడు.





గద్వాల కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదుట ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు

## కదంతొక్కిన ఆశ కార్యకర్తలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మార్చి 19 : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశ కార్యకర్తలు కదం తొక్కారు. బుధవారం జోగుళాంబ గద్వాల, కరీంనగర్, పెద్దపల్లి, హనుమకొండ కలెక్టరేట్ల వద్ద ఆందోళనకు దిగారు. గద్వాలలో ఉదయం 7 గంటలకే జోగుళాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ గేటు వద్దకు చేరుకొని ధర్నాకు దిగారు. వీరికి బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య మద్దతు తెలిపారు. అధికా రులు ఎవరూ ప్రధాన గేటు నుంచి లోపలికి వెళ్లకుండా కార్యకర్తలు అడ్డుకొన్నారు. కలెక్టర్ తమ సమస్యలను ఆలకించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ వారి వద్దకు రాకపోవడంతో ఆగ్రహంతో గేటును తోసుకుంటూ కలెక్టర్ చాంబర్ వైపు దూసుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు.

## ఆర్నెల్లలో పెట్రోల్ కార్లు, ఈవీ ధరలు సమానం

న్యూఢిల్లీ, మార్చి 19: రానున్న ఆరు నెలల్లో దేశంలోని పెట్రోలు వాహనాలతో ఎలక్ట్రిక్ వాహ నాల ధర కూడా సమానం అవుతుందని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం తెలి పారు. ఇక్కడ జరిగిన ఒక ఎక్స్‌పోలో ఆయన మాట్లాడుతూ దిగుమతి-ప్రత్యామ్నాయం, ఖర్చు-సమర్థత, కాలుష్య రహిత, స్వదేశీ తయారీ భారత దేశ విధానాలని ఆయన చెప్పారు. భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చేయడానికి మౌలిక రంగాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మంచి రోడ్లను వేయడం ద్వారా రవాణా ఖర్చును తగ్గించవచ్చునని తెలిపారు.

## పేదలపైనే ప్రతాపమా?.. పెద్దల సంగతేంది?

I తరువాయి...

ఆశ్రయించడంతో జస్టిస్ సీవీ భాస్క ర్‌రెడ్డి బుధవారం విచారణ జరిపారు. వక్ఫ్ బోర్డు సీఈవో లేఖ ఆధారంగా తాసి ల్దార్ వాల్టా చట్టం కింద నోటీసులు ఇవ్వడం చెల్లదని, ఆ అధికారం తాసిల్దా ర్‌కు లేదని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. ఆ స్థలం వక్ఫ్ బోర్డుది అయితే సీఈవో చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. అనంతరం ప్రభుత్వ న్యాయ వాది వాదిస్తూ.. మీరాలం ట్యాంకు ఆక్ర మణలపై దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంలో హైకోర్టు ఉత్తర్వులకు అను గుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోం దని చెప్పారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ.. 'సరస్సుల నగరం' (హైదరా బాద్ సిటీ ఆఫ్ లేక్స్)గా పేరుగాంచిన హైదరాబాద్‌లో మొత్తం 2,200 చెరువు లకుగాను ప్రస్తుతం 180 మాత్రమే ఉన్నాయని తెలిపింది. రెవెన్యూ చట్టంతో చెరువులను కాపాడటం కష్టమని నిజాం నవాబు భావించి ఆనాడే ప్రత్యేక చట్టాన్ని తెచ్చారని గుర్తుచేసింది. మీరాలం చెరువు వద్ద ఉన్న వివాదాస్పద భూమిపై సర్వే చేయాలని, అది ప్రభుత్వ భూమి అని తేలితే రెవెన్యూ చట్టం కింద చర్యలు తీసు కోవాలని, వక్ఫ్ బోర్డుదని తేలితే ఆ బోర్డుకు వదిలేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేస్తూ.. పిటిషన్‌పై విచారణను ముగిస్తున్నట్టు ప్రకటించింది.

### • నీళ్లు లేక నెర్రెలు వారుతున్న పొలాలు



ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. వరి ఈనిన దశలో సాగునీరు అందని పరిస్థితి ఏర్పడింది. పంటను కాపాడుకునేందుకు రైతులు చేయని ప్రయత్నం లేదు. ఇప్పటికే రూ.వేలల్లో పెట్టు బడి పెట్టిన రైతులు.. నెర్రెలు వారుతున్న పొలాలకు నీరందించేందుకు చేయని భగీరథ ప్రయత్నం చేస్తున్నా పరిస్థితులు ఆశాజనకంగా లేవు. - ఖమ్మం రూరల్

### • కాల్వ ఉన్నా నీరేది?



జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలో గోదావరి జలాలు రాకపోవడంతో కాల్వ ఎండిపోయింది. చుక్క నీరు లేక సమీపంలోని పొలాల్లో పొట్ట దశలో ఉన్న వరి ఎండిపోతున్నది. కాల్వ ద్వారా నీటిని విడుదల చేస్తే తమ పంటలు పండేవని రైతులు చెప్తున్నారు. గతంలో పంట ఎండిపో యిన సందర్భాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే కరువొచ్చిందని వాపోతున్నారు. ఎండిన పొలాన్ని పశువులకు మేపుతున్నామని కన్నీరుమున్నీరవుతున్నారు.- జనగామ రూరల్

### • కమలమ్మ కన్నీటిపర్యంతం..



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం వర్ధవాని చెరువు తండాకు చెందిన రైతు కమలమ్మ రెండు ఎకరాల్లో వరి చేసింది. ఉన్న ఒక్క బోరులో నీరు అడుగంటి పోవడంతో మొత్తం పంట ఎండిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నది. పంట పోయి అప్పులే మిగిలాయని రోధిస్తున్నది. - వెల్దుర్తి



### ఈసారి సేను ఎండిపోయింది..

మూడెకరాల వరి పంటకు అరవై వేలదాక పెట్టుబడి పెట్టిన. వరి మంచిగున్నది. సేను అంతా ఈనింది. కానీ, బాయిల నీళ్లు ఎల్లుతలేవు. అప్పులు తెచ్చి ఎవసం జేత్తున్న. రెండు లక్షల రూపాయల దాక ఈసారి పంట పండుతదని అనుకున్న. నీల్లు ఎల్లక మా బతుకులు ఆగ మైనయి. ఈ సారి సేను అంత ఎండిపోయింది. ఇక ఈనిన వరిల గొడ్లను మేపుతున్నం. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలు నిర్మించి నీళ్లు ఇస్తే మా పంటలు ఎండిపోయే టివి కావు. గా కాంగ్రెస్ సర్కారు గౌరవెల్లి ప్రాజెక్టు జల్ది పూర్తిజెయ్యాలె. మాకు కాలువల నీళ్లు వస్తనే పంటలు పండుతయి. -మారుపాక మల్లేశం, రైతు, హుస్నాబాద్ (సిద్దిపేట జిల్లా)

### • సాగునీటి కోసం బీఆర్‌ఎస్ పోరుబాట





వీర్నపల్లి, మార్చి 19: ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు రైతన్నకు అండగా బీఆర్ ఎస్ పోరుబాట పట్టింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లిలో బీఆర్‌ఎస్ నేతలు బుధవారం నిరసనకు దిగారు. మద్దిమల్ల రాయినిచెరువు నుంచి వీర్నపల్లి వరకు బైక్‌ర్యాలీ చేశారు. రైతులతో సంతకాల సేకరణ చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. పాదయాత్రగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి, సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఆందోళనలో కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పెద్దఎత్తున కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

### • నంది రిజర్వాయర్ నీళ్లు తరలించొద్దు



ధర్మారం, మార్చి 19: నంది రిజర్వాయర్‌లో నీటి నిల్వఉంచాలని జలాశయం సమీపం లోని ఎల్లంపల్లి పంప్‌హౌస్ వద్ద పెద్దపల్లి జిల్లా నందిమేడారం రైతులు నిరసన తెలిపారు. నీటిమట్టం తగ్గడం వల్ల వరి పొలాలు ఎండిపోతున్నాయని వాపోయారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు రైతులతో ఫోన్‌లో మాట్లాడినా ఆందోళన విరమించలేదు. అన్నదాతల ఆందోళనకు బీఆర్‌ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. అప్రమత్తమైన అధికారులు వేంనూర్ పంప్‌హౌస్ రెండో మోటర్ ఆన్‌చేసి రిజర్వాయర్‌కి మరో 247 క్యూసెక్కులు వదిలారు. నీటిని ఒకే పైపులైన్ ద్వారా తరలిస్తామని అధికారులు చెప్పడంతో రైతులు శాంతించారు.

## తాగునీటికి కటకట

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఖైర్‌గూడ పంచా యతీలోని కొలాంగూడ, గొల్లగూ డేల్లో తాగునీటి కోసం గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. బోరుబా వులు అడుగంటడం, మిషన్ భగీ రథ నీరు సక్రమంగా రాకపోవ డంతో నీటిఎద్దడి నెలకొన్నది. భగీ రథ పైప్‌లైన్ ఉన్నా రోజూ నీటిని సరఫరా చేయడం లేదు. ఐదు నుంచి పది బిందెల నీళ్లు మాత్రమే వస్తున్నాయని, అవి సరిపోక, గొల్ల గూడ సమీపంలోని గుండాలవాగు నుంచి డ్రమ్ముల ద్వారా నీటిని తెచ్చుకుంటున్నామని స్థానికులు తెలిపారు.- రెబ్బెన





## 550 ఫీట్లు డ్రిల్ చేసినా చుక్కనీరు రాకపాయే

పాలమూరు జిల్లా జమిస్తాపూర్‌కు చెందిన రైతు గొల్ల కనకయ్య మూడెక రాల్లో వరి సాగు చేశాడు. పెట్టుబడికి రూ.55 వేలు ఖర్చు చేశాడు. సమీపం లోనే చెరువు ఉందన్న నమ్మకం.. బోరులో నీళ్లు బాగా ఉన్నాయని సాగు మొదలుపెట్టాడు. కానీ చెరువులో నీటి మట్టం తగ్గిపోవడంతో బోరుపై ప్రభావం పడింది. బోరులోనూ నీళ్లు తగ్గాయి. రూ.50 వేలు అప్పు చేసి 550 ఫీట్లు బోరు డ్రిల్లింగ్ చేయించినా చుక్క నీరు రాలే. దీంతో నీళ్లు అందక వరి ఎండి పశువుల పాలైంది. - పాలమూరు

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No. 437, Near Velama Kalyana Mandapam, Devera Yanjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078.
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.